# అక్కాచెల్లెళ్ళు

"శ్రావణి"

"జలజా, జలజా! రావే టైమయింది పోదాం," పద్మ డ్రెస్ చేసుకొని చెల్లెలు జలజను పిలుస్తూ ఆమెగదిలో కెళ్ళింది.

"వస్తున్నా నుండు. అక్కా అప్పుడే కొమ్మిదిన్నర అయిపోయిందా?" కుర్చీ మీదనుంచి లేస్తూ తన చేతిలోని వుత్తరాన్ని మడతపెట్టేస్తూ అంది జలజ.

"ఏమిటే నీ చేతిలో కాగితం? ఎవరి దగ్గర నుంచి? అదేదో ఉత్తరంలాగుంది, నాకు కొంచం చూపగూడదా?"

"అయ్యో! అయ్యో! ఈ జాబును చూచిందికాబోలు అక్క, ఎలాగ?" అంటూ కంగారు పడింది జలజ.

"అహాఁ ఏమీ లేదు. మా క్లాస్ మేట్ జగతి రాసిందిలే."

"ఎవరా జగతి? ఏం రాసిం దేమిటి? నన్ను కొంచం చూడని." పద్మ జలజ చేతిలోని ఉత్తరాన్ని లాక్కుంది.

"అక్కా అక్కా ఇచ్చేయవే! నాన్నగారు చూస్తే కోప్పడతారు," అంటూ ప్రాధేయపడుతోంది జలజ.

"పరవాలేదు. మీ స్నేహితురాలు రాసిందేగా! ఎందుకంత కంగారు పడతావు!"

జలజ మాటలు లెక్కచెయ్యకుండ పద్మ ఆ ఉత్తరాన్ని చదివేసింది.

"జలజకు ఈ మధ్య నాలుగైదు రోజులు నించి నీ బస్సులో నేను రాలేకపోతున్నాను. నేనూ స్టాపింగుకు వచ్చే టైముకు నువ్వెళ్ళి పోతున్నావు. ఈ రోజు మధ్యాహ్నం కాలేజీకి శెలవుపెట్టేసి వచ్చేయి. నేను మిడ్లాండ్ సినీమా దగ్గర నీకోసం ఎదురు చూస్తూ వుంటాను. తప్పకుండా రావాలిసుమా-మరింక శెలవు.

ఇట్లు నీ,
జగతి."

"జగతి! ఎవరే జగతి? దీనికింత రహస్యం ఎందుకే జలజా? నాకు చూపెడితే ఏం ప్రమాదం వచ్చిపడుతుంది?" ఆ ఉత్తరాన్ని తిరిగి జలజకు ఇచ్చేసింది పద్మ.

"అమ్మ, బతికి బయటపడ్డాంరా" అనుకుంది జలజ.

సరేలే, రా పోదాం. ఆఁ...ఔను గాని యీ రోజు నేనూ ఏదైనా పిక్చర్‌కు పోదామనుకుంటున్నాను. నేనూ వస్తా మిడ్లాండుకు." పద్మ మాటలకు గుండెల్లో రాయి పడింది జలజకు. "మీకు ఆఫీస్ వుందిగా మధ్యాహ్నం. నువ్వెలావస్తావు?"

"నీలాగే నేనూ శెలవు పెడతాను మధ్యాహ్నం."

"మరి నీకు శెలవిస్తారా? అయినా అనవసరంగా శెలవు పెట్టడం ఎందుకే?"

పాపం జలజ పద్మబాగు కోరి చెప్పినట్లు మాట్లాడింది.

"నాగురించి నువ్వేమీ బాధపడ నక్కరలేదులే. మాతోకూడా రావద్దంటే మానేస్తా, అంతేకాని నువ్వు నాకేమీ సలహాలు చెప్ప నక్కరలేదు." పద్మ కోపంగా అంది.

"అది కాదక్కా, అంత కోపమెందుకు? ఈ రోజు జగతి రమ్మనమని రాసింది. నేను వెడతానో, వెళ్ళనో నమ్మకంలేదు. మాకు మాత్రం సెలవు దొరకొద్దూ."

"సరేలే. నాగురించి మీరు మానెయ్యడమెందుకు? నేను రానులే, మీరే వెళ్ళిరండి" పద్మ గంభీరంగా అనేసింది.

* * *

శ్రీనివాసరావుగారు మద్రాస్‌లో పేరు పొందిన డాక్టర్. ఆయనకు పద్మ, జలజతప్ప [illegible] మగ సంతానం, ఆడసంతానం లేదు. ఆయన భార్య పోయి రెండు సంవత్సరాలైంది. ఆయన ఇంటి గొడవలేమీ పట్టించుకోడు. తన ప్రాక్టీసూ, తనూ, తీరుబడి సమయంలో స్నేహితులు, క్లబ్బూ, ఇంతే. ఇంట్లో వంటలక్క మాత్రం వుంది. ఆమె అన్నివండి అమర్చి పెడితే అక్కచెల్లెళ్ళిద్దరూ పైపనులు చేసుకుని వాళ్ళ వాళ్ళ కార్యక్రమాలకు పోతారు. పద్మకు ఇరవై సంవత్సరముల వయస్సుంటుంది. ఆమెకు వయస్సు మీరినప్పటికీ ఆమె నిజంగా అందగత్తె అని చెప్పాలి. కాని ఆమె యేదో దెబ్బతిన్న పక్షిలా కుమిలిపోతూ వుంటుంది. ఏదో గవర్నమెంటు ఉద్యోగం కాబోలు చేస్తోంది.

జలజ చాలా ఛలాకీ అయిన అమ్మాయి. వయస్సు 18 సం॥ లుంటాయి. గుండ్రమైన ముఖము, అందమైన కళ్ళు, పొడుగైన వాలుజడ [illegible] ఆమె చాలా ఆకర్షవంతంగా వుంటుంది. రోజూ తనూ, పద్మ కలసి బస్‌స్టాపింగుకు వచ్చి అక్కడనుండి ఎవరి దారిని వారు వెళ్ళిపోతారు. రోజూ జలజ వెళ్ళే బస్సులోనే జగదీశ్ అనే అబ్బాయి కూడా వస్తూంటాడు. జలజ క్వీన్ మేరీస్ కాలేజీ దగ్గర దిగిపోతూవుంటుంది. జగదీశ్ అదేబస్సులో ఇంకా పైకి వెడతాడు. యువకుడు, అందగాడు అయిన జగదీశ్ మంచి మాటకారి.

ఒకరోజు ఏంజరిగిందంటే, బస్సు నిండిపోయింది. ఆడవాళ్ళ సీటులో మాత్రం ఇద్దరు మనుషులకు ఖాళీ వుంది. అప్పుడే వచ్చిన జగదీశ్ ఆడవాళ్ళ సీటులో చతికిలబడ్డాడు. ఇంతలో చేతినిండా పుస్తకాలతో చక్కావచ్చిందిజలజ. ఆడవాళ్ళసీటులోకూర్చున్న జగదీశ్ వైపు ఒకసారిచూచి వూరుకుంది. ఆ అమ్మాయి నిలబడేవుంటే కండక్టరు తనని లేచి పొమ్మనమంటాడేమో అనుకున్నాడు కాబోలు "ఇంకా మీకు ఇక్కడ ఒక సీటు ఖాళీగా వుందండీ" తను లేవకుండానే తన ప్రక్కసీటులోకి ఆహ్వానించేడు జలజను.

"మీరు ఆసీటులోంచి లేస్తేనే, నేను అక్కడ కూర్చుంటాను." జలజ చాల మొరటుగా సమాధానం చెప్పింది.

జగదీశ్‌కు లేవడం తప్పనిసరి అయింది. అతను లేవగానే చడేలున గెలుపు తనదే అన్నట్లుగా జలజ ఆసీటు ఆక్రమించింది. రెండో రోజు పాపం జలజకు బస్సులో కూర్చోడానికి ఖాళీ లేకపోయింది. జగదీశ్ వెనకాలే ఆమెకూడ నిలబడవలసి వచ్చింది. "పాపం మీకీవేళ సీటుఖాళీచేసి ఇవ్వడానికి నేను ఆడాళ్ళ సీటులో కూర్చోలేదండీ!" ఎకతాళిగా అంటించేడు జగదీశ్.

"పరవాలేదు లెండి నిలబడతా" జలజ కటువుగా సమాధానం చెప్పింది. ఈ విధంగా చిన్న చిన్న సంఘర్షణలతో ప్రారంభమై నెమ్మదిగా ప్రణయంలోకి దారితీసింది. ఖర్మజాలక ఏ వొక్కరోజైనా జగదీశ్ రాకపోయినట్లయితే ప్రాణం చివుక్కుమనేది జలజకు. జగదీశ్ మాత్రం జలజమీద ఆమె అనుకున్నంతవ్యామోహంతో వున్నట్లు కనిపించడం లేదు.

ఆరోజు అనుకున్న ప్రకారం మధ్యాహ్నం సెలవుపెట్టేసి మిడ్‌లాండ్ సినీమా దగ్గరకు వచ్చేసి నిలబడింది జలజ. కళ్ళు కాయలుకాచిపోయేటట్లు వెళ్ళేమనుషుల్ని,

# ★ అక్కా చెల్లెళ్లు ★

వచ్చే మనుష్యుల్ని చూస్తోందామె. ఇంతలో జగతి అనిపించుకునే జగదీశ్ ఆమెను మోసం చేసినట్లు కనిపించింది. దూరంనుంచే ఆమెకు కనిపించకుండా థియేటరు దగ్గరున్న జలజను చూసేడు. కాని వెంటనే అతను వెనక్కి తిరిగి వెళ్లిపోయేడు. పాపం చూసి చూసి విసిగెత్తిపోయింది జలజ. తను ఒక్కర్తూ సినీమాకు వెళ్లడానికి మనస్సు ఒప్పలేదు. వెంటనే తిరిగి యింటికొచ్చేసింది.

*   *   *

"అదేం జలజా? ఏదో సినీమాకు వెడతానన్నావేమో? అప్పుడే తిరిగి వచ్చేసేవే?" ముఖం వాలేసుకొస్తున్న చెల్లెల్ని ప్రశ్నించింది పద్మ.

"వెళ్ళలేదు."

"ఎందుచేత?"

"ఆ అమ్మాయి రాలేదు"

"అమ్మాయి రాలేదా? అబ్బాయి రాలేదా?"

"ఔను అబ్బాయే రాలేదు." జలజ చాలా నిర్భయంగా సమాధానం చెప్పి తన గదిలోకి వెళ్లిపోయింది.

"నువ్వేం సమాధానం చెబుతున్నావో నీకు తెలుస్తోందా? ఇదిగో, ఇలా చూడు అసలు ఏం జరిగిందో నాకు చెప్పవూ?" మంచం మీద పడుకుని ఏడుస్తూన్న జలజ తల నిమురుతూ అడిగింది పద్మ.

"ఏమీ లేదక్కా."

"పరవాలేదమ్మా, నాతో చెప్పు."

"నువ్వు నాన్నగారితో చెపుతావేమో?"

"నేను ఎవ్వరితోనూ చెప్పను. ఇటువంటి విషయాల్లో నీకన్న నాకు కొంచం ఎక్కువే తెలుసు. నిన్ను సినీమాకి రమ్మనమని ఆడపేరు పెట్టుకుని ఎవడో అబ్బాయి వ్రాసి వుంటాడు. బహుశా అతను వచ్చి వుండడు. నేను ఆరోజే అనుకున్నాను. అది ఆడవాళ్లు వ్రాసిన ఉత్తరం కాదని." పద్మ మనసులోని అభిప్రాయాన్ని పైకి చెప్పేసింది.

"అది కాదక్కా, నువ్వు కొంచెం గ్రహించేవు కాబట్టి చెబుతున్నాను. నేను రోజూ కాలేజీకి వెళ్ళే బస్సులోనే ఒకబ్బాయివస్తూంటాడు. అతని పేరు జగదీశ్. చాలా చలాకీగా, అందంగా వుంటాడు. నేనూ అతనూ ఒకటి రెండుసార్లు ఘర్షణ పడ్డాం. మాసంఘర్షణలే చివరకు ప్రేమగా మారేయి. ఒకరిని చూడకుండా ఒకరు ఒక్క రోజుకూడ వుండలేక పోతున్నాం," అంటూ యింకా ఏదో చెప్పబోతోంది జలజ.

"అయితే అంత ప్రేమించేవాడు సినీమాకు ఎందుకు రాలేదు? నిన్ను రమ్మని చెప్పికూడా!"

"అదే తెలియటంలేదు! ఓసారి యిలాగే బీచ్‌కి రమ్మన్నాడు. తీరా నేను బీచ్‌కివెళ్లి చాలాసేపు చూసేను. చీకటిపడిపోయి నప్పటికీ జాడా, జవాబు లేదు ఆ పెద్దమనిషి."

"ఒకవేళ నిన్ను అతను పరీక్షిస్తున్నాడేమో?" పద్మ నవ్వుతూ అంది.

"పరీక్షో గిరీక్షో అతను రమ్మన్న చోటికల్లా నే వెడుతూ వుండడం, కళ్లు కాయలు కాసేలా చూడ్డం, తీరా అతను రాకపోవడం." బాధపడుతూ చెప్పింది జలజ.

"పిచ్చి పిల్లా నీకంటె నేనా పెద్ద కాకపోయినా నేనూ కొంచం అనుభవాన్ని సంపాదించేను. నీకు లాగే నేనూ కొంతకాలం క్రితం ఆ బస్సులోనే వెళ్ళేదాన్ని. నాకేసి కూడా ఒక అందమైన అబ్బాయి చురుగ్గా చూసేవాడు. నేనది రోజూ గమనిస్తూనే వుండేదాన్ని. నాక్కూడా అతనంటే ఇష్టంగానే వుండేదనుకో. కాని ఒక్కసారికూడ అతనికి నాతో మాట్లాడే అవకాశము ఇవ్వలేదు. రెండు మూడుసార్లు ప్రయత్నించేడు పాపం. అందులోనూ మగవాళ్ళకు కొంచెం లోకువయిస్తే భూమిమీద నిలబడరు."

"అయితే నువ్వూ ఒకబ్బాయిని ప్రేమించేవన్న మాట!"

"ఔను నేను ప్రేమించినట్టు అతనికి కనిపించక పోయినా నా మనస్సులో యిప్పటికీ అతని విగ్రహమే కనిపిస్తూవుంటుంది. ఒక్క రోజుకూడా అతన్ని చూడలేకుండా నేను వుండలేకపోయేదాన్ని. కాని మనం బయటపడకూడదు. వాళ్ళంతట వాళ్లే మనకోసం తహతహలాడాలి. లేకపోతే ఈ మొగవాళ్లు మనల్ని మోసం చేస్తారు." తల నిమురుతూ నీతి బోధించింది పద్మ.

"ఏమో అక్కా, అయితే నీకూ, నాకూ చాలా తేడావుంది. నువ్వు ఎంతో నవ్వుతూ చెపుతున్నావు గాని నా కెంతో బాధగా వుంది."

"నువ్వు పైకి బాధపడుతున్నావు. నేను లోపల బాధపడుతున్నాను. అంతే తేడా మనకిద్దరకీ." జలజ ఏమీ మాట్లాడలేకపోయింది.

*   *   *

"ఏమమ్మా ఇంకా పడుకోలేదూ?" అంటూ ప్రవేశించేరు డాక్టర్ శ్రీనివాసరావు.

"లేదు నాన్నగారూ, ఏదో కాలేజీ విషయాలు, ఆఫీసు విషయాలు మాట్లాడుకుంటున్నాం."

"సరేగాని రేపు బెంగుళూరునుంచి మా స్నేహితుడూ, ఆయన భార్య వస్తున్నారు."

"ఎందుకండీ నాన్నా?" జలజ కంగారు పడుతూ అడిగింది.

"ఎందుకేమిటి చిన్నపిల్లలాగ? మీకు పెళ్ళీడు వచ్చినట్టు తెలియటంలేదూ? అందుకోసమే. ఒక సంవత్సరంలోగాలో మీరిద్దరూ కూడా పెళ్ళికి రెడీ అయికూచున్నారు. చూసిన స్నేహితులంతా మీ అమ్మాయిలకి పెళ్లిళ్లు ఎప్పుడు చేస్తారని నన్ను పట్టుకు వేధిస్తున్నారు. అందుచేత బెంగుళూరులో మా క్లాస్‌మేట్ ఒకాయన వుంటె అతనికి రాసేను. వాళ్లబ్బాయి ఇక్కడే వున్నాట్ట. వాళ్లువచ్చి పిల్లను చూసుకుని నచ్చితే వాళ్లబ్బాయికి కబురు పంపిస్తారుట. అదీ విషయం. అందుచేత మీరిద్దరూ రేపు శలవు పెట్టేయండి."

"ఇద్దరూ ఎందుకండీ నాన్నా శలవు పెట్టడం?" జలజ తండ్రిమనస్సులోని అభిప్రాయం తెలుసుకోడానికి అన్నట్లు ప్రశ్నించింది.

"ఎందుకేమిటి? ఇద్దరూ పెళ్లీడుపిల్లలే కదా! వాళ్లకు ఎవరు నచ్చితే వాళ్లను చేసుకుంటారు."


## 1957 లో మీ యొక్క అదృష్టము



ఒక పోస్టు కార్డుపైన నీ కిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీ చిరునామాయున్నూ వ్రాసిపంపినచో రాబోవు 12 మాసములలోను నీ జీవితవిశేషాలను అనగా వ్యాపారంలో లాభనష్టములు, ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, సంతానము, వివాహసౌఖ్యములు, ఆరోగ్య విషయము మొదలగు వాటిని గురించి స్పష్టముగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము (పోస్టేజి ఛార్జీలు ప్రత్యేకం.) దుష్టగ్రహము లేవైన యున్న నివారణచేసికొనుటకు తగు విధానంకూడా తెలుపబడును. ఒకసారి పరీక్షించి చూడుడు.

PARSIDH JYOTISH KARYALA (A. W.)
Kamla Market, New Delhi.

"అక్క వుంటుంది, నాన్నగారు నే వెళ తాను. నాకేం తొందరలేదు పెళ్లికి."

"అవును నీకు తొందర లేదు. నాకుందిగా తొందర. అంగుచేత మాటాడకుండా పడు కోండి. నేను ఇన్నాళ్ళుబట్టి పెళ్ళి గొడవే పట్టించుకోలేదు. ఇప్పుడేదో శ్రద్ధ కలిగింది" అంటూ వెళ్ళిపోయారు శ్రీనివాసరావుగారు.

*　　*　　*

"రండి బావగారూ" అంటూ టాక్సీ లోంచి దిగుతున్న సీతారామయ్యగార్ని ఆయన భార్యను లోపలకు ఆహ్వానించేరు శ్రీనివాస రావుగారు.

పద్మ, జలజ కాఫీ టిఫినీలను తయారు చేయించి అందించేరు.

"ఇదిగో బావగారూ, నాకిద్దరమ్మాయిలు. ఒకటి రెండు సంవత్సరాలు అటూ ఇటూలో ఇద్దరూ పెళ్లీడుకొచ్చివున్నారు. ఇద్దరిలో ఎవర్ని మీరు కోడలుగా చేసుకున్నా నాకభ్యంతరం లేదు."

"దానికేంలెండి! ప్రస్తుతం అమ్మాయి లిద్దరూ ఏం చేస్తున్నారు?"

"ఒకమ్మాయి చదువుకుంటోంది. ఒక మ్మాయి ఉద్యోగం చేస్తోంది. ఇద్దరూ కూడా ఏదో పాడతారు. అబ్బాయికి కూడ కబు రంపిస్తే మనం ఏదో తరవాతి వ్యవహారం మాట్లాడుకోవచ్చు ననుకుంటా." ఎందు కాలస్యం అన్నట్లుగా చెప్పేరు శ్రీనివాస రావుగారు.

"మాకు నచ్చితే అబ్బాయికి నచ్చినట్లే. వాడికి రమ్మని కబురుచేసేం. మా మాటకు అడ్డు చెప్పడులెండి" ముందు మాకు చూ పెట్టండి మీ అమ్మాయిల్ని అన్నట్లుగా అని పించేయి సీతారామయ్యగారి మాటలు.

"అబ్బాయి పేరేమిటన్నారు?"

"జగన్మోహన్ లెండి."

"అయితే అమ్మాయిల్ని పిలిపించ మన్నారా? అమ్మా పద్మా! నువ్వు రా అమ్మా" పెద్దమ్మాయిని పిల్చేరు శ్రీనివాసరావుగారు.

"నువ్వెళ్లవే జలజా ముందు" అంది పద్మ.

"పెద్దదానివి ముందు నువ్వే వెళ్లాలి" అంటూ తప్పించుకుంది చిన్నది. వాళ్ల మాటల ధోరణిచూస్తే ఇద్దరికీ వెళ్లాలని లేనట్టుంది. ఎవరిమటుక్కి వాళ్ళే తమ హృదయాల్లో అప్పుడే ఎవరో వున్నట్లు, "ఆయన కెలా ద్రోహం చేయనా?" అని బాధపడు తున్నట్లు కనిపించింది. ఇద్దరూ కూడ నన్ను ఒప్పుకోకపోతే బాగుండును. నేను నచ్చక పోతే బాగుండును; అనుకుంటున్నారు.


నాలుగు మందులుగల
'అనాసిన్' కంటె ఎక్కువ శీఘ్రముగా
పనిచేయునది ఇంకేదీ లేదు

1. క్వినైన్ సల్ఫేట్ 2. ఫినాసిటిన్
3. కఫిన్ 4. అసిటిల్ సాలిసిలిక్ ఏసిడ్

'అనాసిన్'— గొప్ప బాధానివారిణి — వైజ్ఞానికంగా కూర్చబడిన నాలుగుమందులను గలిగియున్నది, అవి వరములమువ్యస్థానము అందు సంయుక్తచర్యను జరిపి, తలనొప్పులు, జలుబులు, జ్వరము, దంతబాధ, కండ నొప్పులమంది యూరిగా, సురక్షితమైన శీఘ్రవిముక్తి ని గలిగించును. బాధానివారణకు 'అనాసిన్' కంటె అతివేగముగా పనిచేయునట్టిది మరేదీ లేదు. సేవించుటకు 'అనాసిన్' కంటె అతిసురక్షిత మైనట్టిది మరేదీ లేదు. జ్ఞాపకముంచు కొనుడు! 'అనాసిన్' వైద్యుని ఔషధయోగము వంటిది. అది గుండెలకు హానిగాని కడుపు ఉబ్బరముగాని కలిగించదు. 'అనాసిన్' లక్షలాది జనులకు బాధానివారణి ఎందుకనగా ప్రతివారున్ను 'అనాసిన్' ను కొనగలరు.
ఒక ప్యాకెట్ ధర 2 అణాలు మాత్రమే.

నాలుగు మందుల
సూత్రమైన
'అనాసిన్'
వాడుడు



# చెమట దుర్గంధమునకు, సామాన్య చర్మ వ్యాధులకు

## వైజ్ఞానికంగా సరి క్రొత్తగా కనిపెట్టబడినది

# ఎక్టమర్

ఇప్పుడు భారతదేశమందు, సౌందర్యమునిచ్చు సబ్బులో నున్నది

చర్మ క్రిములను చంపునట్టి ఔషధములు, మంచివి, చెడ్డవి, చాలా కాలమునుండియు తెలిసియున్నవే ... క్రొత్తదేమిటనగా, చాలా కాలము నిలవుండునట్టి గుణము గలది. అట్టి కనిపెట్టబడినది, మాన్‌సెన్‌టోవారి 'ఎక్టమర్' (హైత్యోనాల్)
ఈనాడు, మీరు భారతదేశమందు 'ఎక్టమర్'తోగూడిన టాయిలెట్ సబ్బును కొనగలరు : అది బ్రీజ్ : ఆలోచించండి — మీరు ప్రతి రోజూ ఉపయోగించుచూ, బ్రీజ్‌ను 3 బిళ్లలవరకూ మాత్రమే వాడిన తరువాత మీ చర్మము దాదాపుగా క్రిమిరహితమైనదగును. మీరు క్రిమిరహితమైన చర్మమువల్ల ఏమి లాభమును పొందెదరో దిగువ వివరింపబడినది.

* చెమట దుర్గంధము తొలగింపబడును — చర్మ క్రిములు దానిని కలిగించును
* చర్మ వ్యాధులనుండి రక్షణ — ఈ క్రిములు సామాన్యమైనట్టి అనేక చర్మ వ్యాధులను గలిగించును

మీరు బ్రీజ్‌ను ఇష్టపడెదరు — దీని విషయంలో కొంత ఎక్కువ ప్రత్యేకత గలదు. ఇది పరిమళమైనట్టి, శమనకరమైన, సౌందర్యమునిచ్చు సబ్బు. ఇది చర్మమును కాపాడునట్టి 'ఎక్టమర్'ను గలిగియున్నది. బ్రీజ్ ఇతర సబ్బులకంటె కొంచెమే ఎక్కువ ఖరీదుండును. మీరు దీనిని చాలా కాలము వరకూ ఉపయోగించుకొనవచ్చును.

నేడే బ్రీజ్‌ను కొనుడు

# బ్రీజ్

టాయిలెట్ సబ్బు

'ఎక్టమర్'ను గలిగియున్నది




ఈ సౌందర్యమునిచ్చు సబ్బు ప్రత్యేకమైనది — అది బ్రీజ్

ఇరాస్మిక్ కంపెనీ లిమిటెడ్: లండన్. వారి తరఫున భారతదేశంలో తయారుచేయబడినది    BZ. 4-X52 TL